వరంగల్ వాయిస్
Evening Daily
సంపుటి : 04 | సంచిక : 93
పేజీలు : 08 | వెల: రూ.5/-
శనివారం
డిసెంబర్ 28, 2024
www.epaper.warangalvoice.net | www.warangalvoice.net

## 'వరంగల్ వాయిస్' కార్యాలయాన్ని సందర్శించిన ఎస్పీ



రాష్ట్ర ఇంటలిజెన్స్ ఎస్పీ దండుగుడు రమేష్ శనివారం వరంగల్ వాయిస్ పత్రిక కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయనను పత్రిక ఎడిటర్ గడ్డం కేశవమూర్తి, విజిలెన్స్ డీఎస్పీ (జెన్కో) నలుబోల రమేష్, సీనియర్ పాత్రికేయులు సామల సూర్యప్రకాష్, గోలి రవీందర్, పూజారి విజయ్ కుమార్ ఘనంగా సన్మానించారు.
– వరంగల్ వాయిస్, వరంగల్

# మట్టి బకాసురులు..!




- పులుకుర్తిలో యథేచ్ఛగా తవ్వకాలు
- వాల్టా చట్టానికి తూట్లు
- చోద్యం చూస్తున్న అధికారులు
- గుంతల మయంగా మారుతున్న చంద్రగిరి గుట్టలు
- సమగ్ర విచారణ చేపట్టాలంటున్న స్థానికులు

ఆధునిక బకాసురులు మట్టిని బుక్కుతున్నారు. యథేచ్ఛగా జేసీబీలతో తవ్వకాలు చేపడుతూ టిప్పర్లతో మట్టిని తరలిస్తున్నారు. కొండలు, గుట్టలే కాదు చెరువులను సైతం వదలట్లేదు. ఇదంతా దామెర మండల పరిధి పులుకుర్తి గ్రామ శివారులోని చెన్నకేశవ స్వామి సాక్షిగా జరుగుతున్నా పట్టించుకునేవారే కరువయ్యారు. కాసులకోసం కక్కుర్తి పడిన మట్టి మాఫియా భక్తుల కోరిన కోర్కెలు తీర్చేందుకు కొలువై ఉన్న చెన్నకేశవ స్వామి దేవాలయం గుట్టకే ఎసరు పెడుతున్నారు. మట్టి మాఫియా ధన దాహానికి చంద్రగిరి గుట్టలు కనుమరుగయ్యే పరిస్థితి నెలకొంది. ఒక్కో టిప్పర్ మట్టికి రూ.10 వేలనుంచి రూ.20వేలకు విక్రయిస్తూ కోట్లకు పడగెత్తుతున్నారు. వారు ఇష్టానుసారంగా చేపడుతున్న తవ్వకాలతో భారీ గుంతలు ఏర్పడి ఆయా ప్రాంతాలు చెరువులను తలపిస్తున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వాల్టా చట్టానికి తూట్లు పొడుస్తూ ఇష్టానుసారంగా తవ్వకాలు జరుపుతున్నా నియంత్రించాల్సిన అధికారులు చోద్యం చూస్తున్నారంటూ స్థానికులు ఆరోపిస్తున్నారు. ఎలాంటి అనుమతులు లేకుండా జరుగుతున్న మట్టి తవ్వకాలపై సమగ్ర విచారణ చేపట్టాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. – వరంగల్ వాయిస్, దామెర



8లో..

## ముందస్తు చర్యలతోనే నేరాల అదుపు

- వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా
- ఏడాది క్రైమ్ రౌండప్ విడుదల



7లో..

## నవతరం నాయిక గుజ్జుల వసంత

- సేవా తత్పరురాలు..సద్గుణవతి
- నిరాడంబరతకు నిలువెత్తు నిదర్శనం..
- బీజేపీ పటిష్టతకు కృషి
- జిల్లా అధ్యక్ష పదవి రేసులో ముఖ్యనేత
- మెండుగా పెద్దల ఆశీస్సులు



2లో..

## వికలాంగులకు డబుల్ బెడ్ రూం

- ఇళ్లను పరిశీలించిన ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్
- ఇచ్చిన మాట నిలబెట్టుకున్న నాగరాజు



8లో..

## సత్యాగ్రహ దీక్ష శిబిరాన్ని సందర్శించిన 'సిరికొండ'

# మట్టి బకాసురులు..!

- పులుకుర్తిలో యథేచ్ఛగా తవ్వకాలు
- వాల్టా చట్టానికి తూట్లు
- చోద్యం చూస్తున్న అధికారులు
- గుంతల మయంగా మారుతున్న చంద్రగిరి గుట్టలు
- సమగ్ర విచారణ చేపట్టాలంటున్న స్థానికులు



**వరంగల్ వాయిస్, దామెర :** కాదేదీ కవితకు అనర్హం అన్నది ఒకనాటి మాటైతే కాదేదీ కాసులకు అనర్హం అన్నది నేటి మాటగా మారింది. కాసులకోసం కక్కుర్తి పడిన మట్టి మాఫియా చంద్రగిరి గుట్టలకే ఎసరు పెడుతున్నారు. దామెర మండల పరిధి పులుకుర్తి గ్రామ శివారులోని చంద్రగిరి గుట్టలపై కొలువై ఉన్న చెన్నకేశవ స్వామి సాక్షిగా మట్టి మాఫియా మూడు జేసీబీలు ఆరు టిప్పర్లుగా సాగుతోంది. దీంతో కాకతీయ రాజులు నిర్మించిన చెన్నకేశవ స్వామి ఆలయం ప్రశస్థం కోల్పోయే ప్రమాదంలో పడుతోంది.

### ఇష్టానుసారంగా తవ్వకాలు..

ఇష్టానుసారంగా తవ్వకాలు చేపట్టడంతో ఆయా ప్రాంతాల్లో భారీ గుంతలు ఏర్పడుతున్నాయి. వర్షాకాలం వచ్చిందంటే చాలు ఈ గుంతల్లో వర్షపు నీరు నిలిచి చెరువును తలపిస్తోంది. తెలియని వారు ఎవరైన చెరువని భ్రమించి కాలు పెడతే తాడిచెట్టంత లోతున పడిపోయి ప్రాణాలు విడవాల్సి వస్తోంది. గతేడాది కూడా ఇదే విధంగా మట్టి తవ్వకాలు చేపట్టి పెద్ద మొత్తంలో డబ్బులు వెనకేసుకున్నారన్న ప్రచారం సాగుతోంది. ప్రస్తుతం కూడా తవ్వకాలు చేపట్టి మట్టిని ఒక్కో టిప్పర్ కు రూ.10వేల నుంచి రూ.20వేల వరకు విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.



### వాల్టా చట్టానికి తూట్లు..

వాల్టా చట్టాన్ని తుంగలో తొక్కిన మట్టి మాఫియా స్థానిక లీడర్లతో కలిసి చెరువు మట్టిని కాసులుగా మార్చుకుంటున్నారనేది బహిరంగ రహస్యంగా మారింది. అయితే ఇంత యధేచ్ఛగా తవ్వకాలు జరుగుతుంటే అధికారులు స్పందించకపోవడం అనుమానాలకు తావిస్తోందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. అధికారుల కనుసన్నల్లోనే తవ్వకాలు జరుగుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. వాల్టా చట్టాన్ని తుంగలో తొక్కి చంద్రగిరి గుట్ట మట్టిని తోడేస్తుంటే అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. చంద్రగిరి గుట్టలను రక్షించాల్సిన మైనింగ్, రెవెన్యూ, పోలీస్ అధికారులు ఇప్పటికైనా మట్టి తవ్వకాలపై సమగ్ర విచారణ చేపట్టాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# వికలాంగులకు డబుల్ బెడ్ రూం

- ఇళ్లను పరిశీలించిన ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్
- ఇచ్చిన మాట నిలబెట్టుకున్న నాగరాజు



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 3వ డివిజన్ పైడిపల్లి గ్రామ శివారులో వికలాంగుల కోసం నిర్మించిన డబుల్ బెడ్ రూం ఇళ్లలు శనివారం వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్.నాగరాజుతో కలిసి వరంగల్ కలెక్టర్ డాక్టర్ సత్య శారద పరిశీలించారు. వికలాంగులకోసం నిర్మించిన డబుల్ బెడ్ రూంలు అన్యాక్రాంతం అవుతున్నాయంటూ వచ్చిన ఫిర్యాదు మేరకు కలెక్టర్, ఎమ్మెల్యే వాటిని పరిశీలించారు. ఈ మేరకు ఇచ్చిన మాటను ఎమ్మెల్యే నాగరాజు నిలబెట్టుకున్నాడంటూ కలెక్టర్ ప్రకటించారు. అయితే వీటిని వికలాంగులకు ఇచ్చేలా కలెక్టర్ కృషి చేయాలని ఎమ్మెల్యే నాగరాజు కోరారు. ఈ మేరకు స్పందించిన కలెక్టర్ వికలాంగుల కోసం నిర్మించిన ఇళ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి త్వరితిగతన అన్ని పనులు పూర్తి చేయించి అందించే విధంగా చర్యలు చేపడతానంటూ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### మాదన్నపేటలో రైతు అవగాహన సదస్సు..

వ్యవసాయ, మార్కెటింగ్, ఉద్యానవనాల శాఖల సంయుక్త ఆధ్వర్యంలో శనివారం నర్సంపేట మండలం మాదన్నపేట గ్రామ రైతు వేదిక సమీపంలో మిరప కోత అనంతరం తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఏర్పాటు చేసిన రైతు అవగాహన, శిక్షణ కార్యక్రమంలో వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ముఖ్యఅతిథిగా హాజరై పలు సూచనలు చేశారు. అనంతరం అధికారులు, రైతులతో కలిసి మిర్చి పంటను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అనురాధ, జడ్పీ సీఈఓ రామిరెడ్డి, ఆర్డీఓ రమాదేవి, మార్కెటింగ్ శాఖ జాయింట్ డైరెక్టర్ శ్రీనివాస్, డిప్యూటీ డైరెక్టర్ పద్మావతి, ఏనుమాముల మార్కెట్ కార్యదర్శి నిర్మల, మార్కెటింగ్ ఆధికారి సురేఖ, ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు రవీందర్ రెడ్డి, సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## సత్యాగ్రహ దీక్ష శిబిరాన్ని సందర్శించిన 'సిరికొండ'

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** ఏకశిల పార్క్, ధర్నా చౌక్ వద్ద స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్ కల్పించాలనే డిమాండ్ తో బీసీ ఆజాది యూత్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన 'సత్యాగ్రహ దీక్ష' శిబిరాన్ని శనివారం శాసన మండలి ప్రతిపక్షనేత సిరికొండ మధుసూదనాచారి సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు. సత్యాగ్రహ దీక్ష చేస్తున్న వారికి ఆయన సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో మధుసూదనాచారితో పాటు మాజీ ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్ పాల్గొన్నారు.



## శ్రీ వేణు గోపాల స్వామి దేవాలయంలో.. ఘనంగా పల్లకి సేవ

**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** ధనుర్మాసం సందర్భంగా శనివారం మట్టేవాడలోని శ్రీ వేణు గోపాల స్వామి దేవాలయంలో గోదా అమ్మ వారికి 200 మంది మహిళలచే సారె సమర్పణ కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బ్రహ్మోత్సవా కమిటీ ఆధ్వర్యంలో పురవీదుల గుండ అంగరంగా వైభవంగా పల్లకి సేవా జరిపించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు ఆరుట్ల రామాచార్యులు, కృష్ణమాచార్యులు, బ్రహ్మోత్సవ కమిటీ అధ్యక్షులు యిరుకుల్ల రమేష్, కొత్త వెంకటకృష్ణ, బెజగం రజినీకాంత్, దివ్వెల శ్రీనివాస్, నీలారాజన్న, నాగరాజు, జి.శ్రీనివాస్, సర్వేశ్వర్ రావు, పి.శ్రీనివాస్, సత్యనారాయణ, ఎన్.రమేష్ రాఘవరెడ్డి, బద్రి, ఇ.రమేష్ తోపాటు మహిళా భక్త బృందం పాల్గొన్నారు.



## వైభవంగా అయ్యప్ప స్వామి మహా పడిపూజ

**వరంగల్ వాయిస్, శాయంపేట :** శాయంపేట మండల కేంద్రంలో గురు స్వామి లోకల బోయిన కుమారస్వామి ఇంట్లో శనివారం మహా పడిపూజను వరంగల్ హరిహర క్షేత్ర ప్రధాన అర్చకులు అనంతపద్మనాభ స్వామి ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. ప్రత్యేకంగా మండపంలో వినాయకుడు, లక్ష్మీదేవి, అయ్యప్ప స్వామి పటాలను అలంకరించారు. అయ్యప్ప స్వామి పంచలోహ విగ్రహానికి పంచామృతాలు, వివిధ రకాల పూలతో అభిషేకం చేశారు. వరంగల్ ఆర్కెస్ట్రా వారు పాడిన వివిధ భజనలతో గ్రామమంతా మార్మోగింది. అనంతరం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ మత్స్యగిరి స్వామి దేవాలయ చైర్మన్ గురుస్వామి సామల భిక్షపతి, కందగట్ల రమేష్, జిన్నా శ్రీనివాసరెడ్డి, వినుకొండ రాజ్ కుమార్, బాసాని మల్లికార్జున్, బాలకృష్ణ, దిడ్డి రమేష్, బొల్లపల్లి సదానందం, మార్త సుమన్, గట్టు కిషన్, గోరంట్ల ప్రశాంత్, మాజీ సర్పంచ్ కందగట్ల రవి, మాజీ ఎంపీటీసీ వినుకొండ శంకరాచారి, తిప్పారపు ప్రభాకర్, వనం విశాల్, బూర శివకృష్ణ, కోమటి రవి, కమల్, మాధవ, చంటి, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

3
WARANGALVOICE
www.epaper.warangalvoice.net
www.warangalvoice.net
వరంగల్ వాయిస్ Evening Daily
GRATER WARANGAL
Hanamkonda | Mahabubabad | Jangaon | Dornakal
Bhupalapaly | Mulugu | Parakala | Narsampet
Station Ghanpur | Palakurthy | Waradannapet
శనివారం, డిసెంబర్ 28, 2024

# బీసీలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** స్థానిక సంస్థలు ఎన్నికల్లో 42 శాతానికి వాటా పెంచిన తర్వాతనే ఎన్నికలను నిర్వహించాలి. గత ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ బీసీలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, కామారెడ్డి డిక్లరేషన్ పేరిట ఇచ్చిన హామీలు అమలుపరచాలని శనివారం హనుమకొండ జిల్లా కేంద్రంలోని ధర్నా చౌక్ లో బీసీ ఆజాది యూత్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షుడు జక్కని సంజయ్ కుమార్ నేతృత్వంలో సత్యాగ్రహ దీక్ష చేపట్టారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు కుడికాల భాస్కర్ అధ్యక్షత వహించగా సీనియర్ జర్నలిస్టులు గడ్డం కేశవమూర్తి, బుర్ర నరేందర్, శ్రీనాథ్ పూలమాలలు వేసి దీక్ష ప్రారంభించారు. బీసీ ఆజాది యూత్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షుడు జక్కని సంజయ్ కుమార్, బీసీ సంక్షేమ సంఘం బుట్టి శ్యామ్ యాదవ్, వడ్లకొండ వేణు గోపాల్, బీసీ ఉద్యోగుల సంఘం సందె మల్లయ్య, బీసీ ఐక్య సంఘర్షణ సమితి అధ్యక్షుడు ఎదునూరి రాజమౌళి, బీఆర్ఎస్ నాయకురాలు పుస్పిత లయా, గౌడ సంఘం అధ్యక్షులు బొనగాని యాదగిరి గౌడ్, నాయకులు మాట్లాడుతూ బీసీలం సంఘటితంగా ఉండి పోరాటం చేస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఇచ్చిన మాట ప్రకారం



స్థానిక సంస్థల్లో బీసీలకు 42శాతానికి రిజర్వేషన్లు పెంచాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఉద్యమాలను విస్తృత పరుస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ ఆజాది యూత్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వ్యాసబట్టు మధుసూదనా రాజు, ఉమ్మడి జిల్లా ఇంచార్జి జినుకల లక్ష్మణరావు, వరంగల్ జిల్లా అధ్యక్షులు గజవెల్లి మనోహర్, రాష్ట్ర కార్యదర్శి బోయిని సంపత్ ముదిరాజ్, భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు ఖ్యాతం మహేందర్, ములుగు జిల్లా అధ్యక్షులు ఊరకొండ మురళి గౌడ్, హనుమకొండ డివిజన్ అధ్యక్షులు మహేందర్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# మిమిక్రీకి ప్రపంచ గుర్తింపు తెచ్చిన నేరెళ్ల

## పశ్చిమ నియోజకవర్గ కోఆర్డినేటర్ పులి రజనీకాంత్



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** బీఆర్ఎస్ పార్టీ పశ్చిమ నియోజకవర్గ కోఆర్డినేటర్ పులి రజనీకాంత్ ఆధ్వర్యంలో హనుమకొండ పబ్లిక్ గార్డెన్ లో నేరెళ్ల వేణుమాధవ్ కళా ప్రాంగణంలో పద్మశ్రీ నేరెళ్ల వేణుమాధవ్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం పులి రజనీకాంత్ మాట్లాడుతూ 1947 నుంచి మిమిక్రీ ప్రదర్శనలకు శ్రీకారం చుట్టాడని, వరంగల్ నగరాన్ని అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లి, ఓరుగల్లు కీర్తి ప్రతిష్టలను పెంచినటువంటి ఏకైక వ్యక్తి నేరెళ్ల వేణుమాధవ్ అన్నారు. వేణు మాధవ్ పుట్టినరోజు డిసెంబర్ 28ని ప్రపంచ మిమిక్రీ దినోత్సవంగా జరుపుకుంటామని, 2001లో తన కళకు పద్మశ్రీ అవార్డును అందుకున్నారన్నారు. ఆయనపై ప్రత్యేక పోస్టల్ కవర్‌ను విడుదల చేశారని, తన అసాధారణమైన మిమిక్రీ నైపుణ్యంతో, గొప్ప ఎంటర్‌టైనర్‌గా అందరికీ తెలుసన్నారు. అతను అద్భుతమైన హాస్యాన్ని కలిగి ఉండి, అందరిని తన మిమిక్రీతో ఎంతగానో ఆకట్టుకునేవాడన్నారు. చిన్నప్పటి నుంచి వేణుమాధవ్‌కు సినిమా అంటే ఇష్టం అని, గొప్ప కళాకారుడు మాత్రమే కాదు, గొప్ప మానవత్వం కలిగిన వ్యక్తి కూడా. ఆయన ఎప్పటికీ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని అన్నారు. ఐక్యరాజ్యసమితిలో కూడా ప్రదర్శన ఇచ్చి దేశానికి గుర్తు తీసుకువచ్చాడన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సల్వాజి రవీందర్ రావు, ఖలీల్, బైరిపాక ప్రశాంత్, పోగుల రమేష్, ముటికే రాజు, మహేష్, రాజ్ కుమార్, శ్రీనివాస్, గౌసుద్దీన్ తో పాటు పాల్గొన్నారు.

# నిబద్ధతకు నిదర్శనం వాజపేయి



**వరంగల్ వాయిస్, వరంగల్ :** కవి, సాహితీవేత్త, బహుముఖ ప్రజ్ఞాశాలి, ప్రజల ఆకాంక్షలకు ప్రతిరూపం, జాతీయత పట్ల పూర్తి నిబద్ధతకు నిండు నిదర్శనం, మాజీ ప్రధాని, భారతరత్న అటల్ బిహారీ వాజపేయి శతజయంతి సందర్భంగా ఓ సిటీలోని ఎర్రబెల్లి ప్రదీప్ రావు క్యాంపు కార్యాలయంలో బీజేపీ రాష్ట్ర నాయకులు, వరంగల్ అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు ఆ మహానుభావుడి చిత్రపటానికి పూల మాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రదీప్ రావు మాట్లాడుతూ వాజపేయి జీవితం ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకమని అన్నారు. జీవితాన్ని ప్రజల కోసమే త్యాగం చేసిన మహనీయుడు వాజపేయి అని అన్నారు. భారత దేశాన్ని అణ్వస్త్ర దేశంగా మలిచిన ఘనత వాజపేయి దేనని, ప్రత్యర్థులు సైతం మెచ్చుకోగలిగిన గొప్ప నాయకుడు, మహనీయుడు అటల్ బిహారీ వాజపేయి అని అన్నారు. ఈ దేశం కోసం వారు చేసిన సేవలు, త్యాగం వెలకట్టలేనిదని, వారు ఈ దేశానికి అందించిన సుపరిపాలనకు గుర్తుగా వారి జన్మదినాన్ని పురస్కరించుకొని ప్రతి డిసెంబర్ 25న సుపరిపాలన దినోత్సవం జరుపుకుంటున్నామని గుర్తు చేశారు. మాజీ శాసనసభ్యులు అరూరి రమేష్, కొండేటి శ్రీధర్, మాజీ జిల్లా అధ్యక్షుడు ఎడ్ల అశోక్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వన్నాల వెంకటరమణ రెడ్డి, బీజేపీ సీనియర్ నాయకులు మల్లాడి తిరుపతి రెడ్డి, గాడిపెల్లి రాజేశ్వర్, కందిమల్ల మహేష్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

# న్యూ డెమోక్రసీ విలీన సభకు తరలిన కార్యకర్తలు

**వరంగల్ వాయిస్, వరంగల్ :** సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ రెండు పార్టీల విలీన సభ శనివారం హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరుగుతున్న సందర్భంగా ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఖిలా వరంగల్ పడమర కోట సెంటర్ నుంచి సభను విజయవంతం చేయుటకు తరలి వెళ్లారు. న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు రాచర్ల బాలరాజు మాట్లాడుతూ ప్రస్తుతం దేశంలో బ్రాహ్మణీయ హిందూ ఫాసిస్టు విధానాలను మోడీ ప్రభుత్వం అమలు చేస్తూ దళిత మైనారిటీ ఆదివాసి పీడిత ప్రజలపై దాడులు చేస్తున్నదని ఆయన అన్నారు. పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థలో రాజ్యాంగబద్ధంగా తమ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశామని చెప్పుకుంటూ అదే పార్లమెంటును ఉపయోగించుకొని దేశవ్యాప్తంగా ఫాసిస్టు విధానాలను అమలు చేస్తున్నదని ఆయన ఆరోపించారు. దేశీయంగా అంబానీ, ఆదాని లాంటి కార్పొరేట్ దోపిడి వర్గాలకు, సామ్రాజ్యవాద దేశాలకు బంటుగా కేంద్ర ప్రభుత్వం మారిందని ఆయన తెలిపారు. రాజ్యాంగ, ప్రభుత్వ సంస్థలలో తన విధానాలను అమలు చేసే వ్యక్తులను నియమిస్తున్నారని ఆయన మండిపడ్డారు. అంతేగాక రాష్ట్రాల హక్కులను హరించి వేయడానికి జమిలి ఎన్నికల విధానం అమలు కోసం పార్లమెంట్ లో చట్టం చేసే ప్రయత్నాలు చేస్తున్నదని ఆయన విమర్శించారు. ప్రజలు పోరాడి సాధించుకున్న హక్కులను



కాపాడుకొనుటకు ఐక్య ఉద్యమాలు నిర్మాణం చేయవలసిన ఆవశ్యకత ఏర్పడిందన్నారు. ఈ క్రమంలోనే విప్లవకారుల ఐక్యత తక్షణ కర్తవ్యంగా భావించి 2 పార్టీలు విలీనం అవుతున్నాయన్నారు. ఈ సందర్భంగా హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో విలీన సభ జరుగుతున్నదని ఆయన తెలిపారు. హైదరాబాద్ కు తరలిన వారిలో న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు బండి కోటేశ్వరరావు, గంగుల దయాకర్, ఎలకంటి రాజేందర్, ప్రజా సంఘాల నాయకులు హరిబాబు, రంజిత్, సాంబయ్య, బండి కుమారస్వామి, గద్దల ప్రభాకర్, మాదాసిరాజు, ఇనుముల కృష్ణ, సుద్దాల వీరయ్య ఉన్నారు.

# కబ్జాపై కండ్లు తెరిచిన బల్దియా అధికారులు

## నిన్న కబ్జా.. నేడు కూల్చివేత



**వరంగల్ వాయిస్, వరంగల్ :** నగరంలోని 12వ డివిజన్ తుమ్మలకుంట నర్సుల కాలనీలోని 411, 411, 422 సర్వే నెంబర్ల లోని డీపీ నెంబర్ 89/81 భూమిలో ఉన్న 1248 గజాల పార్కు స్థలాన్ని పార్కు స్థలాన్ని కబ్జా చేసి ప్రహరీ గోడ నిర్మాణం పూర్తి చేశారని ప్రచార మాధ్యమాలలో వార్త జోరుగా సాగింది. ఎట్టకేలకు స్పందించిన బల్దియా టౌన్ ప్లానింగ్ అధికారులకు శనివారం ఉదయం జేసీబీతో ప్రహరీ గోడను కూల్చివేసి నేలమట్టం చేశారు. ఇంత త్వరగా స్పందించిన బల్దియా అధికారులకు.. సిబ్బందికి స్థానికులు కృతజ్ఞతలు తెలుపుతూ మళ్లీ కోట్ల విలువ చేసే పార్కు స్థలం అన్యక్రాంతం కాకుండా ఈ స్థలంలో పార్క్ కు సంబంధించిన పనులను త్వరలో ప్రారంభించాలని డివిజన్ ప్రజలు కోరుకుంటున్నారు.

# పదోన్నతితో మరింత బాధ్యత



**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** వరంగల్ కమిషనరేట్ లో విధులు నిర్వహిస్తు పోలీస్ కానిస్టేబుల్ నుంచి హెడ్ కానిస్టేబుల్స్ పదోన్నతి పొంది జిల్లా పోలీస్ కార్యాలయంలో మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లా ఎస్పీ వారిని అభినందించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పదోన్నతితో ఉద్యోగం పట్ల మరింత బాధ్యత పెరుగుతుందని తెలియజేశారు. ఇదేవిధంగా క్రమశిక్షణతో విధులు నిర్వర్తిస్తూ సర్వీస్ లో మరిన్ని పదోన్నతులు పొందుతూ జిల్లాకు, వ్యక్తిగతంగా మంచి పేరు తెచ్చుకోవాలని ఎస్పీ ఆకాంక్షించారు. సీహెచ్. రామ రాజేష్, ఎ.అశోక్, రవీందర్, పి.సోమేశ్వర్, ఎం.సురేష్, పాషా, ఎస్.సదయ్య, బి.అశోక్, ఎం.ప్రవీణ్ కుమార్, పి.నర్సయ్య, జి.దామోదర్, కానిస్టేబుల్ నుంచి హెడ్ కానిస్టేబుల్ గా పదోన్నతులు పొందారు.

# జర్నలిస్ట్ సాగర్ కుటుంబానికి ఆర్థిక సాయం



**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** ఇటీవల అనారోగ్యంతో మరణించిన వరంగల్ తూర్పు జర్నలిస్టు మిత్రుడు ఆడెపు సాగర్ తల్లిని శనివారం వరంగల్ ప్రెస్ క్లబ్ ప్రతినిధులు, సభ్యులు పరామర్శించారు. వారికి వరంగల్ ప్రెస్ క్లబ్ నుంచి వచ్చే ఆర్థిక సహాయం కింద రూ.25వేల చెక్కు అందజేశారు.

# కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వే



**వరంగల్ వాయిస్, దామెర :** మండలంలోని పులుకుర్తిలో ఇందిరమ్మ ఇండ్ల కోసం సర్వే కార్యక్రమం కొనసాగుతోంది. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ మాట్లాడుతూ.. పేద ప్రజల సొంతింటి కల నెరవేర్చడం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వే రెండో రోజు కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆనంద్, రవి, కుమార్ గ్రామస్తులు పాల్గొన్నారు.

# చింత కుమార్ కేసును నీరుగారిస్తే ఆందోళన తప్పదు

## ఏబీఎస్ అధ్యక్షుడు కలకటి మహేందర్




**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** నిరుపేద దళితుడైన చింత కుమారస్వామి ఇంటిపై దాడి చేసి కులం పేరుతో దూషించి, బండ గొట్ట వద్దని బలవంతంగా కాళ్లు మొక్కించుకున్న వడ్డెర కులస్తులను చట్ట ప్రకారం వెంటనే అరెస్టు చేసి శిక్షించాలని, కేసు నీరుగార్చే ప్రయత్నం చేస్తే దళిత సంఘాల ఆధ్వర్యంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని ప్రముఖ న్యాయవాది అసైన్డ్ భూమి సమితి (ఏబీఎస్) వ్యవస్థాపక అధ్యక్షుడు కలకోటి మహేందర్, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేదాసి మోహన్ పేర్కొన్నారు. శనివారం బాధిత కుటుంబ సభ్యులతో మట్టేవాడ ఏసీపీ నందిరాంను నాయకులు కలిసి మాట్లాడారు. అనంతరం వారు మాట్లాడుతూ నిందితులపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు అయినప్పటికీ రాజకీయ పలుకుబడిని ఉపయోగించి బాధితులపై కౌంటర్ కేసు పెట్టే ప్రయత్నాలు చేస్తున్నారని, దీనిని విరమించుకోవాలని కోరారు. దళిత సంఘాలన్నీ బాధితుడికి న్యాయం జరిగే వరకూ ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ధర్మసమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కేడల ప్రసాద్, దళిత బహుజన ఫ్రంట్ జిల్లా అధ్యక్షుడు మాదాసి సురేష్, నాయకులు చాడ ప్రదీప్, పోలేపాక మల్లేశం, కొలిపాక రమేష్, లింగాల రాజన్ బాబు, మోరే ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ నాయకుడికి చల్లా పరామర్శ



**వరంగల్ వాయిస్, నడికూడ :** పరకాల నియోజకవర్గం నడికుడ మండలం పులిగిల్ల గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు నల్ల రాజిరెడ్డి కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ వరంగల్ లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతుండగా శనివారం పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా వారి ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. పరామర్శించిన వారిలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు నిమ్మగడ్డ వేంకటేశ్వర రావు, తదితరులు ఉన్నారు.

# ఘనంగా ధనుర్మాస పూజలు



**వరంగల్ వాయిస్, గణపురం :** మండల కేంద్రంలోని కాకతీయుల శ్రీ పట్టాభి రామాలయంలో శనివారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా మార్గశిర మాస బహుళ శని త్రయోదశి పురస్కరించుకొని శ్రీ అయ్యప్ప స్వామి దీక్షా స్వాముల పూజలు ఘనంగా జరిగాయి. స్వాముల జై స్వామియే శరణమయ్యప్ప జై శ్రీరామ్ నినాదాలతో ఆలయం మారుమ్రోగింది. ఈ క్రమంలో అయ్యప్ప స్వామి శ్రీరాముల వారి భజన కీర్తనలతో దీక్ష స్వాములు భక్తిపారవశ్యంలో మునిగిపోయారు. ఆలయ పూజారి ముసునూరి నరేష్ అయ్యగారు స్వాములతో అర్చనలు చేయించి తీర్థప్రసాదాలు అందించారు. స్వాములు ధనరాజ్, ప్రవీణ్, ఆలయ కమిటీ అధ్యక్షులు తాళ్లపల్లి గోవర్ధన్ గౌడ్, తదితరులు పలువురు పాల్గొన్నారు.

# రైతు సమస్యలను పరిష్కరించాలి

## ➲ ఏఐకేఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి హంస రెడ్డి



**వరంగల్ వాయిస్, వరంగల్ :** నేడు, రేపు బీహార్ రాష్ట్రం ముజఫర్ పూర్ లో జరుగుతున్న అఖిల భారత రైతు సమఖ్య జాతీయ కమిటీ సమావేశం జాతీయ అధ్యక్షులు అనుభవ్ శాస్త్రి (ఉత్తరప్రదేశ్) అధ్యక్షతన సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎన్ రెడ్డి హంస రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎన్ రెడ్డి హంస రెడ్డి ఈ సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రజాస్వామ్య పాలనా సూత్రాలకు కట్టుబడకపోవడాన్ని తీవ్రంగా నిరసిస్తున్నామన్నారు. న్యాయమైన డిమాండ్ల కోసం పోరాడుతున్న అన్ని రైతు సంఘాలు, వేదికలతో రైతులతో సంప్రదింపులు జరపాలని సుప్రీంకోర్టు కూడా కోరింది. రైతు నాయకుడు జగ్జిత్ సింగ్ దల్లేవాల్ ప్రాణాలను కాపాడేలా కేంద్రప్రభుత్వాన్ని ఆదేశించాలని, ఢిల్లీకి పాదయాత్ర చేస్తున్న రైతులపై అణచివేత, బాష్పవాయువు ప్రయోగాలు ఆపాలని, గౌతం బుద్ధ నగర్‌లోని లక్సర్ జైలులో ఉన్న రైతులందరినీ విడుదల చేయాలని, తప్పుడు అభియోగాలను ఉపసంహరించుకోవాలని కోరారు. వారిపై హత్యాయత్నం, కుట్రకు బాధ్యులైన పోలీసు కమిషనర్ లక్ష్మీ సింగ్, ఇతరులపై కఠిన చర్యలు తీసుకోవడంతో సహా, జాతీయ వ్యవసాయ మార్కెట్ విధానం, డిజిటల్ అగ్రికల్చర్ మిషన్ మరియు నేషనల్ కోఆపరేషన్ పాలసీ ను ఉపసంహరించుకోవాలని, ఎంఎస్పీ, రుణమాఫీ, విద్యుత్ ప్రైవేటీకరణ, ఎల్ఏఆర్ఆర్ చట్టం-2013 అమలుపై రైతుల నిజమైన దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న డిమాండ్లను ఆమోదించాలని కోరారు. 2021 డిసెంబర్ 9న సంయుక్త కిసాన్ మోర్చాతో కుదుర్చుకున్న ఒప్పందాన్ని బీజేపీ ప్రభుత్వం నిర్లక్ష్యంగా ఉల్లంఘించింది, ఢిల్లీ సరిహద్దుల్లో చారిత్రాత్మక రైతుల పోరాటం నేపథ్యంలో మూడు వ్యవసాయ చట్టాలను రద్దు చేసిందన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్లకు మాత్రమే సేవ చేసేందుకు పూనుకుంటుంది. తక్షణమే ఈ డిమాండ్ లను పరిష్కరించాలని ఆయన కోరారు.

# ఉద్యోగాలను క్రమబద్ధీకరించాలని కేయూ వీసీకి వినతి



**వరంగల్ వాయిస్, కేయూ :** కాకతీయ విశ్వవిద్యాలయంలో పనిచేస్తున్న బోధనేతర కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని కోరుతూ బోధనేతర కాంట్రాక్టు ఉద్యోగ సంఘాల జాక్ ఆధ్వర్యంలో విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య కర్నాటి ప్రతాప్ రెడ్డికి వినతి పత్రం అందించారు. శనివారం బోధనేతర కాంట్రాక్టు ఉద్యోగ సంఘాల జాక్ నాయకులు ఉపకులపతి ప్రతాప్ రెడ్డిని కలిసి ఉద్యోగులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను వివరించారు. సుమారు 30 సంవత్సరాల నుంచి పనిచేస్తూ ఎటువంటి రెగ్యులరైజేషన్ కు నోచుకోలేదని, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ఉద్యోగాలను క్రమబద్ధీకరించాలని, ఆ లోగా ప్రస్తుత బేసిక్ పే, డీఏ ,హెచ్ ఆర్ఏ తదితర అలవెన్సులతో కలుపుకొని టైమ్ స్కేల్ ఇవ్వాలని కోరారు. సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే విధంగా కృషి చేస్తానని ఉపకులపతి అన్నట్లు సంఘ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జాక్ నాయకులు డాక్టర్ పొడిచెట్టి విష్ణువర్ధన్, రాయికంటి సురేష్ కుమార్, నాగుల శివప్రసాద్, డాక్టర్ శాగంటి శ్రీనివాస్, సంగాల రాజమౌళి, కొడవటిగంటి దయాకర్, డాక్టర్ ఏ. సుదయ్య, సంగాల సుధాకర్, గోపి, రాజు, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# కంచనపల్లి యువకుడికి డాక్టరేట్



**వరంగల్ వాయిస్, రఘునాథపల్లి :** తన సంకల్పంతో రాజస్థాన్ రాష్ట్రంలోని మేవార్ విశ్వవిద్యాలయం చైర్ పర్సన్ చేతుల మీదుగా జనగామ జిల్లా రఘునాథపల్లి మండలం కంచనపల్లి గ్రామ యువకుడు రసాయన శాస్త్రంలో పీహెచ్ డీ పూర్తి చేసి డాక్టరేట్ పట్టాను పొందాడు. కంచనపల్లి గ్రామ పరిధిలోని దొనబండ(కమలాపురం)లో లడే మోతమ్మ-కొమురయ్య దంపతుల పెద్ద కుమారుడు డాక్టర్ లడే సోమాజీ కంచనపల్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలకు సుమారు 5కిలో మీటర్ల దూరం కాలినడకన వచ్చి 10వ తరగతి వరకు చదువుకున్నాడు. పార్ట్ టైం జాబ్ చేస్తూ జనగామలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బైపీసీ కోర్సులో ఇంటర్మీడియట్ విద్యలో కళాశాలలో ప్రథమ స్థానం సాధించాడు. న్యూ గవర్నమెంట్ ఖైరతాబాద్ లో డిగ్రీ పూర్తి చేశాడు. డిగ్రీలో వివాహం చేసుకొని కుటుంబ బాధ్యతలు నిర్వహిస్తూ నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఎన్ఐటీ) వరంగల్ నుంచి రసాయన శాస్త్రం మాస్టర్స్ పూర్తి చేశారు. అనంతరం రాజస్థాన్ రాష్ట్రంలోని మేవార్ విశ్వవిద్యాలయంలో రసాయన శాస్త్రంలో పీహెచ్ డీ పూర్తి చేసి ఆవిశ్వవిద్యాలయం చైర్ పర్సన్ డాక్టర్ అశోక్ కుమార్ గాడియ చేతుల మీదుగా ఈనెల 21న డాక్టరేట్ పట్టా అందుకున్నారు. ఉన్నత చదువులు చదవాలనే లక్ష్యంతో జీవీకే బయో, డాక్టర్ రెడ్డీస్ లేబరేటరీస్ వంటి ప్రముఖ సంస్థల్లో ఉద్యోగం చేస్తూ కష్టపడి చదివిన డాక్టర్ లడే సోమాజీ ఎంతోమందికి స్ఫూర్తిదాయకంగా నిలిచారు. చదువును నిజమైన సంపదగా భావించి భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు చేరుకోవచ్చని లడే సోమాజీ ఆకాంక్షించాడు.

# గ్రామీణ క్రీడాకారులకు ప్రపంచ స్థాయి గుర్తింపు రావాలి

## ▪ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** రాష్ట్ర ప్రభుత్వం క్రీడలను ప్రోత్సహించేందుకు చేపట్టిన సీఎం కప్-2024 క్రీడా పోటీల్లో భాగంగా జిల్లా స్థాయి పోటీలు శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ మేరకు జేఎన్ఎస్ గ్రౌండ్స్ లో జరుగుతున్న బాలికల, బాలుర హ్యాండ్ బాల్, సెపక్తక్రా క్రీడాలను వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, వర్ధన్నపేట శాసనసభ్యుడు కేఆర్ నాగరాజు, నగర మేయర్ గుండు సుధారాణి, కలెక్టట్ హనుమకొండ జిల్లా పి.ప్రావీణ్య, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అజీజ్ ఖాన్ పర్యవేక్షణ చేశారు. హ్యాండ్ బాల్ క్రీడాకారులను పరిచయం చేసుకుని, ఆట తీరును వీక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణ, గ్రామీణ యువతలోని ప్రతిభను వెలికితీయడం, ప్రతిభావంతులను రాష్ట్ర, జాతీయ స్థాయికి తీసుకెళ్లడం ద్వారా దేశానికి పతకాలు సాధించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ప్రతిభ ఉన్న క్రీడాకారులను వెలికి తీసి జాతీయ, అంతర్జాతీయ పోటీలకు సిద్ధం చేయడం కోసం సీఎం కప్ క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు, జిల్లా క్రీడాశాఖ అధికారి అశోక్, ప్రజా ప్రతినిధులు, అధికారులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

WARANGALVOICE
www.epaper.warangalvoice.net
www.warangalvoice.net

వరంగల్ వాయిస్ Evening Daily

GRATER WARANGAL
Hanamkonda | Mahabubabad | Jangaon | Dornakal
Bhupalapaly | Mulugu | Parakala | Narsampet
Station Ghanpur | Palakurthy | Waradannapet

శనివారం, డిసెంబర్ 28, 2024

# కమ్యూనిస్టులే దేశభక్తులు.. మతోన్మాదులు దేశద్రోహులు

- సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి
- వరంగల్ లో కదం తొక్కిన కామ్రేడ్స్
- ఘనంగా సీపీఐ శత జయంతి ర్యాలీ




**వరంగల్ వాయిస్, వరంగల్ :** దేశంలో కమ్యూనిస్టులే నిజమైన దేశ భక్తులని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు అన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ శత జయంతి ఉత్సవాల సందర్భంగా వరంగల్ నగరంలోని రైల్వే స్టేషన్ నుండి వరంగల్ చౌరస్తా వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన తక్కళ్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ దేశంలో మతాలు, కులాల మధ్య విబేధాలు సృష్టిస్తున్న మతోన్మాదులు దేశ ద్రోహులన్నారు. సమ సమాజ నిర్మాణమే సీపీఐ ధ్యేయమన్నారు. అంతరాలు లేని సమాజం కోసం కమ్యూనిస్టుల పోరాటం చేస్తున్నారని అన్నారు. అంతరాలు లేని సమసమాజ నిర్మాణమే ధ్యేయంగా సీపీఐ పనిచేస్తుందన్నారు. సీపీఐ ఆవిర్భవించి వందేళ్లు కావస్తున్నదని, ఈ 100 సంవత్సరాల సీపీఐ చరిత్రలో ఎన్నో పోరాటాలు నిర్వహించడం జరిగిందన్నారు. భూమి కోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం సాయుధ రైతాంగ పోరాటాన్ని నిర్వహించి వేలాది ఎకరాల భూములను పేదలకు ఘనత సీపీఐకే దక్కిందన్నారు. అంతేకాకుండా స్వాతంత్రమే ధ్యేయంగా స్వాతంత్ర పోరాటంలో పాల్గొని దేశ స్వాతంత్ర కోసం పనిచేసిన ఏకైక పార్టీ సీపీఐ అని కొనియాడారు. ప్రజా సమస్యల పరిష్కారంలో కమ్యూనిస్టులదే కీలక పాత్ర అని, నిలువ నీడలేని ఎంతో మంది పేదలకు భూములు ఇండ్ల స్థలాలు ఇప్పించారన్నారు. వరంగల్ జిల్లాలో వేలాది మంది పేదలకు ఇండ్ల స్థలాలు ఇప్పించిన ఘనత సీపీఐదేనని అన్నారు. ఈ కార్యక్రమానికి సీపీఐ వరంగల్ జిల్లా కార్యదర్శి మేకల రవి అధ్యక్షత వహించగా కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు పంజాల రమేష్, సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శులు షేక్ బాషు మియా, పనాస ప్రసాద్, జిల్లా కార్యవర్గ సభ్యులు దండు లక్ష్మణ్, బుస్సా రవీందర్, తోట చంద్రకళ, అక్కపల్లి రమేష్, వీరగోని శంకరయ్య, కందిక చెన్నకేశవులు, గడ్డం యాకయ్య, ఓర్సు రాజు, ఎండీ అక్బర్, మేడిది అశోక్, తాళ్లపల్లి జాన్ పాల్, పరికరాల రమేష్, జన్ను రవి, ఆరె రాజు, శరత్, మస్క సుధీర్, చింత కింది కుమారస్వామి, అయిత యాకుబ్, పాలక కవిత, గోవర్ధనా చారి తదితరులు పాల్గొన్నారు.

# మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలి



**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** తమ సమస్యలు పరిష్కరించి, మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలంటూ.తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ఎదుట గ్రామ పంచాయతీ కార్మికులు బైఠాయించి టోకెన్ ధర్నాను నిర్వహించారు. కార్మికులు ప్రభుత్వానికి వ్యతి రేక నినాదాలతో కలెక్టరేట్ ప్రాంతాన్ని హోరెత్తించారు. ఈ సందర్భంగా తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు అప్పి రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలుపరిచి పెండింగ్ లో ఉన్న వేతనాలను విడుదల చేయాలని, మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు పరిచి, ప్రతి కార్మికుడికి ప్రమాద బీమా ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని, కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలన్నారు. శ్రమ దోపిడికి గురవుతున్న గ్రామ పంచాయతీ కార్మికుల వేతనం రూ.26,000 తక్షణమే అమలు చేయాలని కోరారు. టోకెన్ సమ్మెతో సమస్యలు పరిష్కరించకపోతే రాబోయే రోజుల్లో సమ్మెను ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ టోకెన్ ధర్నాలో గ్రామ పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

# నూతన ఎస్సైని కలిసిన బీజేపీ శ్రేణులు



**వరంగల్ వాయిస్, శాయంపేట :** మండలానికి నూతనంగా వచ్చిన ఎస్సై జక్కుల పరమేశ్ ను శనివారం జిల్లా బీజేపీ ఉపాధ్యక్షుడు రాయరాకుల మొగిలి మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. అలాగే, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి నరహర శెట్టి రామకృష్ణ, జిల్లా ఉపాధ్యక్షుడు కానుగుల నాగరాజు, ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు ఉప్పు రాజు, సోషల్ మీడియా కన్వీనర్ ఎర్ర రాకేష్ రెడ్డిలు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపి శాలువతో సత్కరించారు.

# అల్పాహారం అందజేత



**వరంగల్ వాయిస్, తొర్రూరు :** వికాస తరంగిణి తొర్రూరు శాఖ నిర్వహణలో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న "శాశ్వత శనివారం అల్పాహార ప్రసాద కైంకర్య సేవ"లో భాగంగా తొర్రూర్ లోని ప్రముఖ వ్యాపారి లావణ్య మెడికల్ షాప్ యజమాని మాదారపు వేణుగోపాల్–సంధ్యారాణి దంపతుల వివాహ వార్షికోత్సవ సందర్భంగా భక్తులకు అల్పాహార వితరణ చేశారు. ఈ దంపతులకు శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయం కమిటీ పక్షాన పెళ్లిరోజు వార్షికోత్సవ శుభాకాంక్షలు ఆలయ ప్రధాన అర్చకులు ఆరుట్ల శ్రీకాంత్ ఆచార్యులు వేద మంత్రాలతో అర్చనలు చేసి ఆశీర్వచనం అందజేశారు. భక్తులు దేవస్థానంలో గో ప్రదక్షిణం, గో పూజలు, గో గోపురాన్ని సందర్శించుకుని భక్తి శ్రద్ధలతో పూజించుకొన్నారు. అనంతరం ఆలయ వ్యవస్థాపకులు డాక్టర్ కుందూరు రాజేందర్ రెడ్డి, మాదారపు గోపాల్ ని ఘనంగా సన్మానించి వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. తదుపరి నూతన గదుల నిర్మాణానికి కైంకర్యం చేసిన తమ్మెర లక్ష్మీనరసింహారావు, డాక్టర్ రాజు, మచ్చ సురేష్, మణికంఠ కిరాణం శ్రీనివాస్, రేవూరి శ్రీధర్, ఎలక్ట్రిషన్ సోమయ్యను శాలువ, మెమెంటొలతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రతాపని వెంకటేశ్వర్లు, డాక్టర్ అనిల్ కుమార్ భూక్యా, చిదిరాల నవీన్ కుమార్, నాళ్ల కృష్ణమూర్తి, చీదర మహేష్, ఇమ్మడి రాంబాబు, నాళ్లం శ్రీనివాస్, మహంకాళి వెంకటేశ్వర్లు, వల్లపు మధు, వేద వెంకటేశ్వర్లు, చంద్రమౌళి బిజ్జాల, సుధీర్ దొడ్డ, శ్రీనివాస్, గుమ్మడవల్లి రమేష్, భాస్కర్ రాజు, నిమ్మల వెంకన్న, తాటికొండ రాజ్ గోపాల్, చలువాది శ్రీనివాస రావు, మాశెట్టి అశోక్, మాశెట్టి రమేష్, గాయకులు మధు, వికాస తరంగిణి చీఫ్ కోఆర్డినేటర్ కుందూరు గీతా రాజేందర్ రెడ్డి, వికాస తరంగిణి సభ్యులు, భక్తులు ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఆఫీసర్స్ క్లబ్ భూమి కాపాడాలి



**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** జిల్లా కేంద్రంలో రూ.50 కోట్ల విలువ చేసే రెండు ఎకరాల ఆఫీసర్స్ క్లబ్ భూమిని కబ్జాకు యత్నించిన వారిపై చర్యలు తీసుకొని, ఆ భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని సీపీఐ ఆధ్వర్యంలో మహబూబాబాద్ లోని ఆఫీసర్స్ క్లబ్ ఎదుట ధర్నా చేపట్టి, భవనంపై జెండాలు ఎగురవేశారు. ప్రభుత్వం ఆఫీసర్స్ క్లబ్ స్థలాన్ని స్వాధీనం చేసుకోవాలని పార్టీ శ్రేణులు నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి అజయ్ సారథి మాట్లాడుతూ కొందరు వ్యక్తులు మున్సిపల్ అధికారులతో కలసి క్లబ్ ను కబ్జా చేసేందుకు ప్రయత్నించారని, రూ.50 కోట్ల విలువ చేసే ఆఫీసర్స్ క్లబ్ స్థలాన్ని అధికారులతో కలసి కబ్జాకు ప్రయత్నించిన వారిపై చర్యలు తీసుకొని ఆ స్థలాన్ని ప్రభుత్వం స్వాధీనం చేసుకొని వాణిజ్య సముదాయాలను నిర్మించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రస్తుత ఎంపీ, ఎమ్మెల్యేలు చొరవ చూపి ఈ స్థలాన్ని ప్రభుత్వం స్వాధీనం చేసుకునేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ ధర్నాలో సీపీఐ శ్రేణులు అజయ్ సారథి, సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి పాల్గొన్నారు.

# పాఠశాల విద్యార్థుల పొలం బాట

- మన సాంప్రదాయాన్ని కాపాడుకుంటాం



**వరంగల్ వాయిస్, నడికూడ :** మండలంలోని చర్లపల్లి ప్రాథమిక పాఠశాల విద్యార్థులు నో బ్యాగ్ డే సందర్భంగా క్షేత్ర పర్యటనలో భాగంగా పొలం బాట పట్టారు. వరి నాటు వేస్తున్న పొలంలోకి వెళ్లి విద్యార్థులు నాటు వేసే విధానాన్ని పరిశీలించారు. నారు వేసే విధానం రైతులను అడిగి తెలుసుకున్నారు. రైతు విద్యార్థులతో మాట్లాడుతూ దేశానికి వెన్నుముక రైతన్న అంటారు పిల్లలు. కానీ మా కష్టం చూస్తే మీరు తట్టుకోలేరు కుటుంబమంతా పొద్దస్తమానం కష్టపడితే పంట చేతికి వచ్చేది నమ్మకం ఉండదు. దుక్కి దున్నింది మొదలు అన్ని పనులు వాతావరణం మీద ఆధారపడి పని చేయాల్సిందే. ప్రభుత్వ సహాయం అందిన అది మాకు సరిపోదు. ఎందుకంటే పెట్టుబడి పెరిగింది. ఎరువులు, మందుల రేట్లు పెరిగాయి. మా ప్రాణాలను కూడా లెక్కచేయకుండా ప్రాణాంతకమైన మందులను చేనుకు వాడుతున్నాం అయినా ఏదో ఒక చీడ మా పంటను నాశనం చేస్తూనే ఉంటుంది. పంట చేతికి వచ్చే సమయానికి కాలం అనుకూలించక వర్షం పడితే మా పంట అంతా నీటిపాలే. మాకు కన్నీళ్లే మిగులుతాయి. పండించిన పంటకు తగిన రేటు కూడా మార్కెట్లో దొరకదు ప్రతి కాడ మమ్మల్ని మోసం చేసే వాళ్లే ఎక్కువ మా పంటకు మేము రేటు నిర్ణయించుకునే పరిస్థితి లేదు. అందుకే ఇలాంటి పరిస్థితి బిడ్డలకు రావద్దని మా పిల్లల్ని వ్యవసాయ పనులకు రానివ్వడం లేదు. మీరు మంచిగా చదువుకోండి ఎదగండి ఉన్నత ఉద్యోగాలు సంపాదించండి.. అమ్మ నాయనను మంచిగా చూసుకోండి.. ఎంత నష్టం వచ్చిన ఎంతో కష్టం ఉన్న ఇంకా మీరు వ్యవసాయం ఎందుకు చేస్తున్నారని మీ పసి మనసులకు అనిపించొచ్చు కానీ, మేము పండించిన పంట ద్వారా నలుగురి పొట్ట నిండుతుంది అనే తృప్తి మాకుందని రైతులు తెలిపారు. అదే కాకుండా ఈ పనిని విడిచిపెట్టి వేరే పని చేయలేము భూమిని నమ్ముకున్న వాళ్ళం భూమి బ్రతికిస్తుందని ఆశగా ముందుకు వెళుతున్నామని చిన్నారులకు రైతులు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అచ్చ సుదర్శన్, ఉపాధ్యాయులు లకావత్ దేవా, కంచు రాజకుమార్, చర్లపల్లి గ్రామ మాజీ సర్పంచ్ చాడ తిరుపతిరెడ్డి, అంగన్వాడీ టీచర్స్ భీముడి లక్ష్మి, నందిపాటి సంధ్య పాల్గొన్నారు.

# విద్యార్థిని రక్షితకు సత్కారం



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల/కళాశాలలో ఇంటర్మీడియట్ ఎంపీసీ గ్రూప్ పూర్తి చేసి 990 మార్కులు సాధించిన ముత్యాల రక్షిత అత్యుత్తమ ఫలితాలను సాధించి రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలిచింది. ఈ విద్యార్థినికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రూ.25 వేల నగదు బహుమతిగా ప్రకటించగా నేడు ఈ పారితోషకాన్ని రక్షితకు వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అందజేశారు. అనంతరం విద్యార్థి రక్షితకు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. ప్రస్తుతం రక్షిత ఉస్మానియా యూనివర్సిటీలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మిషన్ లెర్నింగ్ అనే కోర్సు ఇంజినీరింగ్ లో చేస్తున్నది. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో విద్యకు అధిక ప్రాధాన్యం ఇచ్చి ఉత్తమ ఫలితాలు సాధించిన నిరుపేద విద్యార్థులకు సహాయం అందించి సహకరిస్తున్నందుకు ప్రజా ప్రభుత్వానికి ఎమ్మెల్యే నాగరాజు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఉమామహేశ్వరి, జూనియర్ లెక్చరర్లు మల్లారెడ్డి, మాలిక, జ్యోతి సిబ్బందిని తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలకు పరామర్శ



**వరంగల్ వాయిస్, శాయంపేట :** మండలంలోని కొప్పుల గ్రామంలో ఆదిదల సమ్మిరెడ్డి, శాయంపేటలో బాసని కైలాసం ఇటీవల మృతి చెందగా శనివారం చందుపట్ల సత్యపాల్ రెడ్డి మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట రాయరాకుల మొగిలి, నరహరశెట్టి రామకృష్ణ, ఉప్పు రాజు, కానుగుల నాగరాజు ఉన్నారు.

# ఒగ్లాపూర్ గ్రామపంచాయతీకి స్వర్గ రథం బహుకరణ



**వరంగల్ వాయిస్, దామెర :** మండలంలోని ఒగ్లాపూర్ గ్రామపంచాయతీకి కనుకుంట్ల అరుణ రాజేందర్ స్వర్గ రథం బహూకరించారు. గ్రామానికి చెందిన కనుకుంట్ల అరుణ రాజేందర్ సామాన్య రైతు కుటుంబంలో జన్మించి వ్యాపార రంగంలో రాణిస్తూ ఎదిగారు. తనకు జన్మనిచ్చిన గ్రామానికి తన వంతు సహాయంగా తన తాత స్వర్గీయ కనుకుంట్ల లక్ష్మీ- చిన్న వీరయ్య జ్ఞాపకార్థం గ్రామ పెద్దల సమక్షంలో స్వర్గ రథాన్ని శనివారం గ్రామపంచాయతీకి బహుకరించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి ఇంజపెల్లి నరేష్ కు స్వర్గం రథం వాహనానికి సంబంధించిన తాళాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ దుబాసి శ్రీలత రాధాకృష్ణ, ఏఎంసీ డైరెక్టర్ దామెర శంకర్, మేడిపల్లి రవీందర్, కనుకుంట్ల శంకర్, ఆకుల కోటి, కనుకుంట్ల కొమురయ్య, దేవేందర్, సదయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలకు అండగా నిలవాలి



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** నగరంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, జులైవాడ విద్యార్థులకు హెల్పింగ్ హార్ట్స్ సొసైటీ ద్వారా శనివారం రూ.30 వేల విలువ చేసే 220 స్టీల్ మగ్గులు, 108 పరీక్ష అట్టలను సొసైటీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు రామకృష్ణ ఉచితంగా పంపిణీ చేశారు. జనగామ జిల్లాకు చెందిన బదుగు ఆంజనేయులు, మనెమ్మ, శ్రీకర్, భావన కుటుంబ సభ్యులు ఇవి అందజేసినట్లు ఆయన ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు భాస్కర్ రెడ్డితో పాటు ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కనుల పండుగగా అయ్యప్ప పడిపూజ మహోత్సవం

- భక్తి భజనలతో హోరెత్తిన శరణు ఘోష
- అయ్యప్పకు అభిషేకాలు
- ఆకట్టుకున్న స్వామి వారి అరట్టు

**వరంగల్ వాయిస్, కమలాపూర్ :** మండల పూజ కార్యక్రమాన్ని పురస్కరించుకుని హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలంలోని పంగిడిపల్లి గ్రామంలో స్వయంభు మణీశ్వర అయ్యప్ప స్వామి క్షేత్రంలో విశేష అభిషేకాలతో దివ్య పడిపూజ కార్యక్రమం కన్నుల పండుగగా





కొనసాగింది. ఉదయం అరటు ఉత్సవం నిర్వహించి స్థానిక చెరువులో స్వామికి అభిషేకాలు నిర్వహించి పూజలు చేపట్టారు. అయ్యప్ప మాలదారులు నృత్యాలు చేసి రంగుల పులుముకున్నారు. రాత్రి ఆలయంలో నిర్వహించిన పడిపూజ మహోత్సవానికి గ్రామస్తులు పెద్ద ఎత్తున హాజరై తిలకించారు. భక్తి భజనలు శరణు ఘోషతో ఆలయ ప్రాంగణం మారుమోగింది. ఈ పూజా కార్యక్రమంలో మోకిడే రాజేశ్వరరావు కుటుంబ సభ్యులు, ఆలయ శాశ్వత ధాత హైదరాబాద్ వాస్తవ్యులు గుప్త ప్రభాకరరావు దంపతులు, పంగిడిపల్లి అయ్యప్ప స్వాముల సమక్షంలో గురువు ఇందుర్తి జానకి రామారావు, ఆలయ అర్చకులు సురేందర్ రావు పాల్గొన్నారు

# ఎన్డీఆర్ఎఫ్ బృందం మాక్ డ్రిల్

**ప్రకృతి విపత్తుల సమయంలో జాగ్రత్తలపై ప్రదర్శన**



**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** ఆకస్మికంగా ప్రమాదవశాత్తు చెరువులో జారిపడి ఈత రాక నీట మునిగిపోతున్న బాధితులను రక్షించే విధానాన్ని కళ్లకు కట్టినట్లు ఏపీలోని విజయవాడకు చెందిన 10వ బెటాలియన్ కు చెందిన నేషనల్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ ఎన్డీఆర్ఎఫ్ బృందం తమ మాక్ డ్రిల్ ద్వారా చేసి చూపించిన సంఘటన మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని కంబాల చెరువులో చోటు చేసుకుంది. నీటిలో మునిగిపోతున్న బాధితుడిని ఒడ్డుకు చేర్చి ప్రథమ చికిత్స అందించడం, విపత్తులు, ప్రమాదాలు సంభవించినప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలపై సవివరంగా ప్రజలకు ఎన్డీఆర్ఎఫ్ బృందం తమ ప్రదర్శనల ద్వారా వివరించారు. జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ఆదేశాల మేరకు ఎన్డీఆర్ఎఫ్ బృందం కంబాల చెరువులో మాక్ డ్రిల్ నిర్వహించి మానవ తప్పిదం, ప్రకృతి వల్ల సంభవించే విపత్తులు అగ్ని ప్రమాదాలు, వరదలు సంభవిస్తే ఎలా కాపాడుకోవాలనే వాటిపై ప్రయోగాత్మకంగా ప్రదర్శనలు ప్రదర్శించారు. విపత్తులు సంభవించినప్పుడు అప్రమత్తతో రక్షణ పొందవచ్చని ఎన్డీఆర్ఎఫ్ అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఆర్ఎఫ్ బృందం తో పాటు ఉన్నతాధికారులు, ఎన్డీఆర్ఎఫ్ బృందం సీఐ గౌతం పాల్గొన్నారు.

# మేడిశెట్టి వారి రిసెప్షన్ కు హాజరైన ప్రెస్ క్లబ్ సభ్యులు



**వరంగల్ వాయిస్, పర్వతగిరి :** మండల కేంద్రంలోని రోల్లకల్ గ్రామానికి చెందిన మేడిశెట్టి మంజుల, కీర్తిశేషులు ప్రభాకర్ దంపతుల ప్రథమ కుమారుడు సుమంత్ వివాహం నందినితో గురువారం హైదరాబాదు, కేశవ నగర్ బోడుప్పల్ లోని మా గార్డెన్ ఫంక్షన్ హాల్ లో జరిగింది. శనివారం పర్వతగిరి మండల కేంద్రంలోని గాయత్రి గార్డెన్ లో రిసెప్షన్ కార్యక్రమం నిర్వహించగా పర్వతగిరి మండల ప్రెస్ క్లబ్ సభ్యులతో పాటు మండల అధికారులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీడీవో మాలోత్ శంకర్ నాయక్, ఎంపీఓ పాక శ్రీనివాస్, ఈసీ కందికొండ రాజు, మండల ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షుడు కొల్లూరి నాగరాజు, ప్రధాన కార్యదర్శి గొల్లపెల్లి సంతోష్ కుమార్, ముఖ్య సలహాదారు ఇస్లావత్ దేవేందర్, ఈసీ మెంబర్స్ ఎండీ రఫీ, భూక్య ప్రవీణ్ కుమార్ తదితర పత్రికా మిత్రులు పాల్గొన్నారు.

# ఏకశిలా యాజమాన్యంపై అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** గత బుధవారం ఏకశిలా జూనియర్ కళాశాల హాస్టల్ లో గుగులోతు శ్రీదేవి ఇంటర్ ఫస్టియర్ చదువుతున్న విద్యార్థి ఆత్మహత్య చేసుకున్న సంఘటనపై శనివారం హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్యను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సంఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని విజ్ఞప్తి చేశారు. కలెక్టర్ స్పందిస్తూ సమగ్ర విచారణ జరిపిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ తో తెలంగాణ మాదిగ జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు బొల్లికొండ వీరేందర్, టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు పర్లపల్లి రవీందర్ మాట్లాడుతూ చదువుతోనే ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని భావించి పల్లెటూరు నుంచి పట్టణానికి విద్యను అభ్యసించటానికి వస్తున్నారు విద్యార్థులు. పిల్లలను బాగా చదివించాలని వారి జీవితం బాగుపడాలని ఎన్ని డబ్బులు అయినా ఖర్చుపెట్టి ప్రైవేటు విద్యాసంస్థల్లో చదివిస్తున్నారు తల్లిదండ్రులు. ఈ మధ్య కాలంలో హనుమకొండ జిల్లాలో ప్రైవేటు విద్యాసంస్థలలో యజమాన్యం, టీచర్స్ ఒత్తిడితో విద్యార్థులు చనిపోతున్నారు. ప్రైవేట్ జూనియర్ కాలేజ్, శివాని జూనియర్ కాలేజీలలో విద్యార్థులు చనిపోయిన విషయం మరవకముందే ఏకశిలా జూనియర్ కాలేజీ (డబ్బాల వద్ద)లో ఇంటర్ ఫస్ట్ ఇయర్ చదువుతున్న గుగులోతు శ్రీదేవి బుధవారం మరణించడం



అందరినీ ఆశ్చర్యపరిచింది. శ్రీదేవి అనే విద్యార్థి మరణం పట్ల అనేక అనుమానాలు ఉన్నాయి. ఏకశిలా జూనియర్ కళాశాల యాజమాన్యం తీరుపై పలు అనుమానాలు ఉన్నాయి. ఏకశిలా యజమాన్యం నడిపిస్తున్న జూనియర్ కళాశాలకు సంబంధించిన హాస్టల్స్ కు ఎలాంటి పర్మిషన్స్ లేవు. ఫుడ్ సేఫ్టీ అధికారుల నుంచి గానీ, జీడబ్ల్యూఎంసీ అధికారుల నుంచి గానీ, ఎలాంటి పర్మిషన్లు లేకుండా అక్రమంగా నడిపిస్తున్నారు. కాబట్టి, ఏకశిలా జూనియర్ కాలేజ్ యజమాన్యం (గౌరు తిరుపతిరెడ్డి) పై చట్టరీత్యా చర్యలతో పాటు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత పరకాల ఇంచార్జ్ నరేష్, బీసీ అజిత్ స్టూడెంట్ ఫెడరేషన్ అధ్యక్షుడు పంజాల రేవంత్, రామ్మోహన్, శివకుమార్ తదితరులు ఉన్నారు.

వరంగల్ వాయిస్ Evening Daily
GRATER WARANGAL
Hanamkonda | Mahabubabad | Jangaon | Dornakal
Bhupalapaly | Mulugu | Parakala | Narsampet
Station Ghanpur | Palakurthy | Waradannapet
శనివారం, డిసెంబర్ 28, 2024





# నవతరం నాయిక గుజ్జుల వసంత



గడ్డం కేశవమూర్తి

- సేవా తత్పరురాలు.. సద్గుణవతి
- నిరాడంబరతకు నిలువెత్తు నిదర్శనం..
- బీజేపీ పటిష్టతకు కృషి
- జిల్లా అధ్యక్ష పదవి రేసులో ముఖ్యనేత
- మెండుగా పెద్దల ఆశీస్సులు

పదవి ఎంత చిన్నదైనా దాన్ని బాధ్యతగా చేసేవారు కొందరే ఉంటారు. ఆలోచన బలంగా ఉండాలే కానీ లక్ష్య సాధన దిశగా సాగే ప్రయాణంలో ఎన్ని కష్టాలు ఎదురొచ్చినా, వాటిని ఇష్టంగా స్వీకరిస్తూనే విజయం సాధించవచ్చని నిరూపించారు గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 59వ డివిజన్ కార్పొరేటర్ గుజ్జుల వసంత. ప్రధాన రాజకీయ పార్టీల నేతలు, ప్రజా ప్రతినిధులు ఎక్కువగా స్థిర నివాసం ఉండే ఎక్సైజ్ కాలనీ ప్రాంతంలో బీజేపీ కార్పొరేటర్ గా బాధ్యతలు నిర్వహిస్తున్న ఆమె తమ డివిజన్ ను ప్రగతి పథంలో నిలిపారు. ఈ ప్రాంత ప్రజలకు ఆసరాగా నిలుస్తూ, మౌలిక వసతుల కల్పనకు నిరంతరం కృషి చేస్తున్నారు. చక్కటి వాగ్ధాటి, రూపం కలిగిన ఆమె నవతరం నాయిక. సాదా సీదా వ్యక్తిత్వం కలిగిన ఆమె మొదటిసారిగా వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ లో కాలు మోపినా ఎటువంటి జంకు లేకుండా తనదైన శైలిలో రాణిస్తున్నారు. భారతీయ జనతా పార్టీలో మంచి పట్టు కలిగిన వసంత అందరిని కలుపుకు పోతున్నారు. ముఖ్యంగా కార్పొరేషన్ లో తన మార్కు కనిపించే విధంగా ఆమె వ్యవహరిస్తున్నారు.

## బాల్యం.. విద్యాభ్యాసం

నల్గొండ జిల్లా హాలియాలో 1983 మే 10న కూన్ రెడ్డి మంగమ్మ–మాధవరెడ్డి దంపతులకు వసంత జన్మించారు. వీరిది వ్యవసాయ కుటుంబం. ఆమె హాలియాలోని నిర్మల ఉన్నత పాఠశాలలో పదో తరగతి, సృజన కళాశాలలో ఇంటర్మీడియట్, రామకృష్ణ డిగ్రీ కళాశాలలో గ్రాడ్యుయేషన్, ఉస్మానియా యూనివర్సిటీ క్యాంపస్ లో ఎమ్మెస్సీ పూర్తి చేశారు. టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్ లో డిప్లమా కూడా అభ్యసించారు. దేవరకొండలోని చిన్మయి విద్యా కళాశాలలో బీఈడీ చదివారు. ఇంగ్లీషు, హిందీ భాషలో ధారాళంగా మాట్లాడే ఆమె కొంతకాలం పుట్టి పెరిగిన హాలియాలో ప్రైవేట్ టీచర్ గా సేవలందించారు. 2011 మార్చి 21న పెద్దపెల్లి జిల్లా చిన్నకల్వల గ్రామానికి చెందిన సహచర విద్యార్థి, ఉన్నత విద్యావంతుడు గుజ్జుల మహేందర్ రెడ్డిని వివాహం చేసుకున్నారు. హనుమకొండ ఎక్సైజ్ కాలనీలో పుష్కర కాలం క్రితం స్థిరపడిన వీరికి కుమారులు రిషి చరణ్ రెడ్డి, శ్రీయాన్ రెడ్డి ఉన్నారు. గుజ్జుల వసంత భర్త మహేందర్ రెడ్డిది ఆర్ఎస్ఎస్ భావజాలం. ఆయన శ్రీ సరస్వతి శిశు మందిర్ లో విద్యనభ్యసించడం వల్ల ఏబీవీపీ, బీజేవైఎం, ఆర్ఎస్ఎస్, బీజేపీలకు చెందిన ప్రముఖులతో సన్నిహిత సంబంధాలు ఏర్పడ్డాయి. ఆయన హనుమకొండ జిల్లా బీజేపీ కార్యదర్శిగా సేవలందిస్తున్నారు. ఉన్నంతలో ఇతరులకు సహాయపడుతూ పార్టీ పటిష్టతకు మహేందర్ రెడ్డి కృషి చేస్తున్నారు.

## రాజకీయ ప్రస్థానం..

రాజకీయాల్లో సద్గుణవతిగా పేరు గడించిన గుజ్జుల వసంత 2021 మే 3న భారతీయ జనతా పార్టీ నుంచి 59వ డివిజన్ కార్పొరేటర్ గా గెలుపొందారు. రాజకీయ ఉద్దండులు నివసించే ఎక్సైజ్ కాలనీలో కార్పొరేటర్ గా సకల సౌకర్యాలు కల్పించారు. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ లో పార్టీ తరపున ఆమె గళం వినిపిస్తున్నారు. పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్న ఆమె కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేస్తున్నారు. అందరితో కలిసికట్టుగా ఉంటూనే.. ముమ్మరంగా స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. యోగాతో పాటు, రక్తదానం, ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తూ పేదలకు సేవలందిస్తున్నారు. కరోనా మహమ్మారి గడగడలాడించిన సమయంలో కార్పొరేటర్ గా ఆమె డివిజన్ ప్రజలకు విశిష్ట సేవలు అందించారు. కేంద్ర ప్రభుత్వ పథకం జన శిక్షణ సంస్థాన్ కింద మహిళలకు ఉచితంగా టైలరింగ్, బ్యూటీషియన్ కోర్సుల్లో శిక్షణ ఇప్పించారు. అంతేగాక ప్రజల్లో సామాజిక అంశాలపై అవగాహన కల్పిస్తున్నారు. నిరుపేదలకు సహకరించడమే ధ్యేయంగా గుజ్జుల వసంత ముందుకు సాగుతున్నారు.

## పార్టీ పటిష్టతకు నిరంతర కృషి..

కేంద్ర మంత్రులు, పార్టీ ముఖ్యులతో సన్నిహిత సంబంధాలు కలిగి ఉన్న కార్పొరేటర్ గుజ్జుల వసంత జిల్లాలో బీజేపీ పటిష్టత కోసం నిరంతరం కృషి చేస్తున్నారు. హనుమకొండ జిల్లాలో పార్టీ అభ్యున్నతే ధ్యేయంగా పనిచేస్తున్నారు. కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్, ఎంపీలు ఈటల రాజేందర్, ధర్మపురి అరవింద్, డీకే అరుణ తదితరుల దీవెనలతో నమ్మిన సిద్ధాంతాలకోసం నిబద్ధతతో పనిచేస్తున్నారు. ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా నిస్వార్థంగా బీజేపీ అభివృద్ధి కోసం పాటుపడుతున్నారు. కమలం పార్టీ బలోపేతం కోసం అనునిత్యం కృషి చేస్తున్న గుజ్జుల వసంత హనుమకొండ జిల్లా పార్టీ అధ్యక్ష పదవిని ఆశిస్తున్నారు. ఆమె లాంటి ఉన్నత విద్యావంతురాలు అవసరమని పార్టీ శ్రేణులు కూడా భావిస్తున్నాయి. అందరిని కలుపుకుపోయే తత్వం కలిగిన వసంతకు పార్టీ సారథ్యం బాధ్యతలు అప్పగిస్తే పార్టీకే వన్నె తెస్తుందంటున్నారు. శ్రమించే గుణం.. సానుకూల దృక్పథం కలిగిన ఆమెకు బీజేపీ హనుమకొండ జిల్లా అధ్యక్ష పదవి కట్టబెట్టడం సముచితమని జిల్లా ప్రజలు భావిస్తున్నారు. సామాజిక అంశాలను తమ కార్యాలుగా ఎంచుకొని విభిన్న రంగాల్లో విశిష్ట సేవలు అందిస్తున్న ఆమెకు హనుమకొండ జిల్లా పార్టీ సారథ్య బాధ్యతలు అప్పగించడం ద్వారా పార్టీకి మేలు జరుగుతోందని భావిస్తున్నారు. బీజేపీ అధిష్టానం ఈ దిశగా ఆలోచన చేయాలని ప్రజానీకం కోరుతోంది.

## ప్రొఫైల్..

**పేరు:** గుజ్జుల వసంత
**హోదా:** కార్పొరేటర్, 59 వ డివిజన్
**పుట్టిన తేదీ:** 10-5-1983
**విద్యార్హతలు:** ఎమ్మెస్సీ., బీఈడీ
**తల్లిదండ్రులు:** కూన్ రెడ్డి మంగమ్మ-మాధవరెడ్డి
**వివాహం:** 21-3-2011
**భర్త:** గుజ్జుల మహేందర్ రెడ్డి , బీజేపీ జిల్లా కార్యదర్శి
**సంతానం:**
రిషి చరణ్ రెడ్డి, శ్రీయాన్ రెడ్డి
**నివాసం:** ఇంటి నెంబర్ 2-7-1066
ఎక్సైజ్ కాలనీ, హనుమకొండ
సెల్: 9391602365





















# ముందస్తు చర్యలతోనే నేరాల అదుపు

- **వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ**
- **ఏడాది క్రైమ్ రౌండప్ విడుదల**




**వరంగల్ వాయిస్, క్రైం :** వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో తీసుకున్న ముందస్తూ చర్యలతో ఈ ఏడాది నేరాలు తగ్గు ముఖం పట్టాయని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ అన్నారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో శనివారం నిర్వహించిన క్రైమ్ రౌండప్–2024 మీడియా సమావేశంలో సీపీ మాట్లాడుతూ.. వరంగల్ కమిషనరేట్ పోలీసుల ముందస్తూ ప్రణాళికలు, సమాచారంతో నేరాలను పూర్తి స్థాయిలో నియంత్రించడం జరిగిందన్నారు. ముఖ్యంగా పోలీసులు నేరాలను కట్టడి చేయడంతో పాటు, నేరస్తులను పట్టుకోవడంలో సాంకేతిక పరిజ్ఞానం కీలకంగా మారిందన్నారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ గత ఏడాదితో పాటు ప్రస్తుత ఏడాది జరిగిన నేరాలకు వ్యత్యసాలను పోలీస్ కమిషనర్ మీడియా ప్రతినిధులకు వివరించారు. ఇందులో ప్రధానంగా ప్రస్తుత సంవత్సరం 14,406 కేసులు నమోదైనప్పటికీ గత ఏడాది కన్న 3.21 శాతం కేసులు తక్కువగా నమోదయ్యాయన్నారు. అదే విధంగా గత సంవత్సర గణాంకాలను అధారంగా చేసుకొని ప్రస్తుత సంవత్సరంలో హత్యలు 16.67 శాతం తగ్గాయని, ఆస్తినేరాలు 2.23 శాతం తగ్గడంతో పాటు రూ.11.81 కోట్ల విలువ గల చోరీ సోత్తును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వీటితో పాటు వరంగల్ కమిషనరేట్ పోలీసులు వివిధ రాష్ట్రాలకు చెందిన 18 అంతరాష్ట్ర దొంగలను అరెస్టు చేయడం జరిగిందన్నారు. మహిళలపై నేరాలకు సంబంధించి 11 శాతం, మోసాలు 16 శాతం, అపరహణ 7.45 శాతం చొప్పున గత సంవత్సరం కన్నా తక్కువ కేసులు నమోదయ్యాయన్నారు. అలాగే పోలీసులు తీసుకున్న ప్రత్యేక చొరవతో ఏడాది రొడ్డు ప్రమాదాలను నివారించడంలో కమిషనరేట్ పోలీసులు విజయం సాధించారన్నారు. గతే ఏడాది 1558 రోడ్డు ప్రమాదాలు జరగగా, ప్రస్తుత సంవత్సరంలో 1434 రోడ్డు ప్రమాదాలు జరిగాయన్నారు. అలాగే ఈ రోడ్డు ప్రమాదాల్లో గత సంవత్సరం 499 మంది మరణించగా, ఈ ఏడాది 417 మంది మరణించారన్నారు. గత సంవత్సరం కన్నా 12.30 శాతం తక్కువగా రోడ్డు ప్రమాదాల కారణంగా సంభవించే మరణాలు తగ్గాయన్నారు. సైబర్ నేరాలకు సంబంధించి 772 కేసులు నమోదు కావడంతో పాటు సైబర్ నేరాగాళ్ళ నుంచి సుమారు రూ.1.30 కోట్లు తిరిగి స్వాధీనం చేసుకున్నట్లు సీపీ తెలిపారు. మత్తు పదార్థాల నియంత్రణలో భాగంగా 147 కేసుల్లో సుమారు రూ.263కోట్లు విలువ కలిగిన గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకోవడంతో పాటు 321మంది నేరస్తులను అరెస్ట్ చేశామన్నారు. నేరాలకు సంబంధించి పోలీసులు నైపుణ్యంతో కూడిన దర్యాప్తు చేయడంతో పాటు తగిన సాక్ష్యాధారాలు కోర్టుకు సమర్పించడంతో 2,462 మందిపై నేరాలు నిరూపణ కావడంతో శిక్షలు పడ్డాయన్నారు. ఇది గతే ఏడాది కంటే 42 శాతం ఎక్కువగా నమోదయిందని పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ వెల్లడించారు. ఈ సమావేశంలో ఈస్ట్ జోన్ డీసీపీ రవీందర్, ఏఎస్పీ మనాన్ భత్, అదనపు డీసీపీ రవి, ఏసీపీలు జితేందర్ రెడ్డి, డేవిడ్‌రాజు, ఇన్స్పెక్టర్లు శ్రీనివాస్, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.



# అజాత శత్రువు మన్మోహన్ సింగ్

- **ఆయనకు భారత రత్న ఇవ్వాలి**
- **స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి**

**వరంగల్ వాయిస్, స్టేషన్ ఘనపూర్ :** ప్రముఖ ఆర్థిక వేత్త, మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ ఒక అజాత శత్రువని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి కొనియాడారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శనివారం భారత మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కడియం శ్రీహరి మాట్లాడుతూ మన్మోహన్ సింగ్ లాంటి మహనీయున్ని కోల్పోవడం బాధాకరమన్నారు. ఆర్బీఐ గవర్నర్ గా, ప్లానింగ్ కమిషన్ చైర్మన్ గా, కేంద్ర ఆర్థిక మంత్రిగా, దేశ ప్రధానిగా మన్మోహన్ సింగ్ అందించిన సేవలు ఎనలేనివన్నారు. సౌమ్యుడు, పరిణతి చెందిన మహనుభావుడు మన్మోహన్ సింగ్ కి బాధాతప్త హృదయంతో నివాళులు అర్పిస్తున్నట్లు తెలిపారు. అలాంటి మహనీయుడి అడుగు జాడల్లో మనందరం పయనిద్దామని కడియం శ్రీహరి పిలుపునిచ్చారు.



# విద్యార్థులకు ఆల్ ఇన్ వన్ అందజేత

**వరంగల్ వాయిస్, వెంకటాపూర్ :** వెంకటాపూర్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న పదో తరగతి విద్యార్థులకు స్థానికుడు, తెలంగాణ రాష్ట్ర ఇంటలిజెన్స్ ఎస్పీ దండుగుడు రమేష్ ఆధ్వర్యంలో శనివారం ఆల్‌ఇన్ వన్ పుస్తకాలను అందజేశారు. ఎంత ఎత్తుకు ఎదిగినా పుట్టిన ఊరు, చదువుకున్న పాఠశాలను మరువరాదని భావించిన ఆయన విద్యార్థులకు తనవంతు సాయంగా ఆల్ ఇన్ వన్ అందజేశారు. కష్టపడి చదివి ఉన్నతులుగా ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా అయ్యప్ప పడిపూజ

**వేద బ్రాహ్మణుడు పాపెట్ల అనిల్ కుమార్ నేతృత్వంలో మెట్ల పూజ**



**వరంగల్ వాయిస్, రంగసాయిపేట :** వరంగల్ నగరంలోని 43వ డివిజన్ రంగసాయిపేట, నాయుడు పెట్రోల్ పంప్ సమీపంలో శనివారం గురు స్వామి కొండ్రెడ్డి నవీన్ రెడ్డి నివాసంలో అయ్యప్ప పడిపూజ ఘనంగా నిర్వహించారు. వేద బ్రాహ్మణుడు పాపేట్ల అనిల్ కుమార్ గురు స్వామి నేతృత్వంలో వేదమంత్రాలతో అభిషేకాలు, పడిపూజ కార్యక్రమాన్ని అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. అయ్యప్ప స్వాములు భక్తి శ్రద్ధలతో పాల్గొని ఉత్సాహంతో భజనలు చేశారు. గురుస్వామి కొల్లూరి యోగానంద్ బృందంచే పాటలతో భక్తులను ఆకట్టుకున్నారు. పడిపూజను తిలకించేందుకు భక్తులు తండోపతండాలుగా తరలివచ్చారు. మామునూరు, తిమ్మాపురం, లక్ష్మీపురం, పెన్షన్ పూర్, రంగసాయిపేట ప్రాంతాలకు చెందిన అయ్యప్ప భక్తులు అధిక సంఖ్యలో హాజరై పడిపూజ కార్యక్రమాన్ని తిలకించారు. అనంతరం కొండ్రెడ్డి నవీన్ రెడ్డి గురు స్వాముల ఆధ్వర్యంలో అయ్యప్ప స్వాములు ఘనమైన భిక్షను స్వీకరించి నవీన్ రెడ్డి స్వామిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వరంగల్ బీజేపీ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ హాజరై అయ్యప్ప స్వామికి కొబ్బరికాయ కొట్టి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో బైరెడ్డి సోమిరెడ్డి, గీత, కరుణాకర్ రెడ్డి, కార్తిక్ రెడ్డి, మిరియాల శ్రీనివాస్, రంజిత్, తారగాల రామదాసు, కర్ణాకర్, రాంబాబు, కన్నయ్య, కంచ మల్లయ్య, దామర కొండ కరుణాకర్, ఎల్లా గౌడ్, స్థానిక కాలనీవాసులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# పార్క్ భూమిలో అక్రమ నిర్మాణాలు

**అడ్డుకున్న స్థానిక కాంగ్రెస్ నేత చిప్ప వెంకటేశ్వర్లు**

**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** వరంగల్ నగరంలోని 12వ డివిజన్ తుమ్మలకుంట నర్సుల కాలనీలోని సర్వే నెంబర్ 411, 422 లోని డీపీ నెంబర్ 89/81 భూమిలో ఉన్న 1,248 గజాల పార్కు స్థలాన్ని కొందరు కబ్జా చేసి ప్రహరీ నిర్మిస్తున్న విషయాన్ని తెలుసుకున్న టీపీసీసీ చేనేత విభాగం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చిప్ప వెంకటేశ్వర్లు అక్రమ నిర్మాణాన్ని అడ్డుకున్నారు. శనివారం అక్రమ నిర్మాణం జరుగుతున్న ప్రాంతాన్ని స్థానికులతో కలిసి సందర్శించిన వెంకటేశ్వర్లు విషయాన్నివరంగల్ తహసీల్దార్ ఇక్బాల్ కు అందించారు. విషయాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకుపోయిన తహసీల్దార్ రెవెన్యూ రికార్డ్, మున్సిపల్ రికార్డు ప్రకారం అది పార్క్ స్థలంగానే నిర్ధారించారు. దీంతో అక్రమంగా నిర్మిస్తున్న ప్రహరీని కూల్చి వేశారు. ఈ సందర్భంగా చిప్ప వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఎట్టి పరిస్థితుల్లో పార్క్ స్థలాన్ని కాపుడుకుంటాం అన్నారు. స్థానికుల సహకారంతో రెండు రోజుల్లో ఇది పార్క్ స్థలం అని బోర్డ్ ఏర్పాటు చేస్తానని ప్రకటించారు.

# లయన్స్ క్లబ్ సేవలు విస్తరిస్తాం..

- **పేదలకు సాయం చేయడమే లక్ష్యం**
- **320 ఎఫ్ డిస్ట్రిక్ గవర్నర్ కుందూరు వెంకట్‌రెడ్డి**




**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో శనివారం లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో డిస్ట్రిక్ట్ గవర్నర్ విజిట్‌లో భాగంగా పలు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా లయన్స్‌క్లబ్ భవనంలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. లయన్స్‌క్లబ్ సభ్యుల సహకారంతోనే సేవా కార్యక్రమాలను కొనసాగిస్తున్నట్లు చెప్పారు. లయన్స్‌క్లబ్ డిస్ట్రిక్ట్–320 ఎఫ్‌లో 90 క్లబ్‌లకు పైగా ఉన్నాయని అందులో మూడు వేలకు పైగా సభ్యులున్నారని తెలిపారు. ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధిలోని జనగాం, హనుమకొండ, తొర్రూరు కేంద్రాల్లో లయన్స్ ఆధ్వర్యంలో పర్మినెంట్ ప్రాజెక్టు కింద అన్నదాన కార్యక్రమాలు కొనసాగుతున్నాయని వెల్లడించారు. అనునిత్యం ప్రజలకు సేవ చేయడమే లయన్స్‌క్లబ్ లక్ష్యమని, ముమ్ముందు సేవలను మరింత విస్తృత పరుస్తామని చెప్పారు. అనంతరం రెండు కుట్టుమిషన్లు, ఐదు సైకిళ్లు, వంద మంది నిరుపేదలకు దుప్పట్లు, పదవ తరగతి విద్యార్థులకు ఆల్‌ఇన్‌వన్ గైడ్‌లు, రూరల్ పోలీస్ స్టేషన్‌కు ఆరు బెంచీలు, బాలసదనంలో పిల్లలకు న్యూట్రిషన్ కిట్లు పంపిణీ చేశారు. వరంగల్‌లో పర్మినెంట్ ప్రాజెక్టుగా కంటి దవాఖానను ఏర్పాటు చేశామని తద్వారా త్వరలోనే సేవలను ప్రారంభిస్తామని ప్రకటించారు. లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు యాళ్ల మురళీధర్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమాల్లో రీజినల్ చైర్మన్ రామసహాయం వెంకట్‌రెడ్డి, రేవూరి రమణారెడ్డి, మునిసిపల్ చెర్మన్ పాల్వాయి రాంమోహన్‌రెడ్డి, పుట్ట హరికిషన్‌రెడ్డి, అనుమాల వెంకటేశ్వర్లు, పర్కాల శ్రీనివాస్‌రెడ్డి, నూకల నర్సింహారెడ్డి, కొండపల్లి కేశవరావు, డాక్టర్ వి.జగన్మోహన్‌రావు, కె.చంద్రశేఖర్, మాధవపెద్ది వెంకట్‌రెడ్డి, చాడ అశోక్‌రెడ్డి పాల్గొన్నారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY GADDAM KESHAVA MURTHY, PRINTED AT MANIKANTA GRAPHICS, H.NO.4-10-121, KUMARPALLY, HANAMKONDA, WARANGAL URBAN DISTRICT-506001, TELANGANA STATE, PUBLISHED AT H.NO. 4- 7-138/1, KUMARPALLY, HANAMKONDA, WARANGAL.-506001. WARANGAL URBAN DISTRICT, TELANGANA STATE.
EDITOR : GADDAM KESHAVA MURTHY. RNI NO: TELTEL/2021/80377, PHONE NO : 8008794162, MAIL ID : gaddamkeshavamurthy@gmail.com